నమస్తే తెలంగాణ
CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

కావలెను

★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పని చేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్: 7993700904, 9849610732, 9182915586.
NTW-315291




గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# 13 నియోజకవర్గాలు..
# 31,80,821 మంది ఓటర్లు

## గత ఎన్నికలతో పోలిస్తే భారీగా పెరుగుదల

- కొత్తగా 3,93,272 ఓటర్లు
- నెల రోజుల్లోనే 68,538 మంది నమోదు
- ఈ నెల పదో తేదీనే తుది జాబితా విడుదల
- పదకొండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మహిళలే అత్యధికం

కరీంనగర్, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : సాధారణంగా ఐదేళ్లకోసారి వచ్చే అసెంబ్లీ ఎన్నికలను చూస్తే.. పూర్వ ఉమ్మడి జిల్లాలో ఒక ఎన్నికకు మరో ఎన్నికకు మధ్యలో రెండు నుంచి రెండున్నర లక్షల మధ్య మాత్రమే ఓటర్ల సంఖ్య పెరుగుతూ వచ్చింది. అప్పట్లోనూ అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసేందుకు అధికారులు ప్రయత్నం చేసినా.. పెరుగుదల అనుకున్నంతగా కనిపించలేదు. కానీ, గత చరిత్రలో లేని విధంగా ఈసారి మాత్రం ఓటరు ప్రంభజనం కొనసాగింది. ఎప్పుడూ లేని విధంగా ఉమ్మడి జిల్లాలో ఓటర్ల సంఖ్య అత్యధికంగా పెరిగింది. 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2014 ఎన్నికల సమయంలో 28,27,556 మంది ఓటర్లు ఉండగా, అదే 2018 నాటికి ఓటర్ల సంఖ్య 27,87,549కు తగ్గింది. ప్రస్తుతం ఎన్నికల వేళ ఓటర్ల సంఖ్య 31,80,821కు చేరింది. అయితే, 2014-18 ఎన్నికలకు మధ్య ఓటర్లు తగ్గడంపై ఆనాడే అధికారులు వివరించారు. అయితే, ఈసారి ఓటర్ల సంఖ్య పెరిగేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాలతో నాలుగు జిల్లాల కలెక్టర్లు మరింత ప్రత్యేక దృష్టి పెట్టారు. బూత్‌స్థాయిలో ప్రత్యేకాధికారులను నియమించి పలుసార్లు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించారు. అర్హులై ఉండి నమోదు చేసుకోని వారిని గుర్తించి, వారు ఓటు నమోదు చేసుకునేలా చైతన్యం చేశారు. దీంతోనే భారీగా ఓట్లు పెరిగాయని అధికారులు భావిస్తున్నారు.

**2014, 2018, అసెంబ్లీ ఎన్నికల సమయంలో నియోజకవర్గాల వారీగా ఉన్న ఓటర్లు, తాజాగా ఈనెల 10న (నవంబర్ 10)విడుదల చేసిన ఓటర్ల సంఖ్య వివరాలు ఇలా ఉన్నాయి.**

| క్రమ సంఖ్య | నియోకజవర్గం | 2014 ఓటర్ల సంఖ్య | 2018 ఓటర్ల సంఖ్య | తాజాగా విడుదలచేసిన ఓటర్ల సంఖ్య |
|---|---|---|---|---|
| 1 | కోరుట్ల | 2,18,368 | 2,16,074 | 2,40,901 |
| 2 | జగిత్యాల | 2,06,271 | 2,02,619 | 2,31,513 |
| 3 | ధర్మపురి | 1,98,534 | 2,06,701 | 2,27,013 |
| 4 | రామగుండం | 2,22,478 | 1,89,231 | 2,21,232 |
| 5 | మంథని | 2,10,232 | 2,06,715 | 2,36,597 |
| 6 | పెద్దపల్లి | 2,21,013 | 2,21,919 | 2,54,530 |
| 7 | కరీంనగర్ | 3,22,562 | 2,86,515 | 3,55,156 |
| 8 | చొప్పదండి | 2,04,776 | 2,12,276 | 2,33,183 |
| 9 | మానకొండూరు | 1,95,380 | 2,02,504 | 2,21,741 |
| 10 | హుజూరాబాద్ | 2,09,737 | 2,09,333 | 2,49,722 |
| 11 | వేముల వాడ | 1,86,476 | 1,92,702 | 2,22,304 |
| 12 | సిరిసిల్ల | 2,14,433 | 2,18,390 | 2,44,532 |
| 13 | హుస్నాబాద్ | 2,17,296 | 2,22,570 | 2,42,397 |
| మొత్తం | | 28,27,556 | 27,87,549 | 31,80,821 |

**ఈనెల 10న ఎన్నికల కమీషన్ విడుదల చేసిన తుది జాబితా ప్రకారం ఆయా నియోజకవర్గాల్లో ఉన్న పురుష, మహిళా, ఇతర మొత్తం ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి**

| నియోజకవర్గం | పురుషులు | మహిళలు | థర్డ్ జండర్ | సర్వీసు ఓటర్స్ | మొత్తం ఓటర్లు |
|---|---|---|---|---|---|
| కోరుట్ల | 1,15,027 | 1,25,824 | 4 | 46 | 2,40,901 |
| జగిత్యాల | 1,11,720 | 1,19,728 | 20 | 45 | 2,31,513 |
| ధర్మపురి | 1,11,172 | 1,15,702 | 6 | 133 | 2,27,013 |
| రామగుండం | 1,11,200 | 1,09,794 | 25 | 213 | 2,21,232 |
| మంథని | 1,16,707 | 1,19,716 | 19 | 155 | 2,36,597 |
| పెద్దపల్లి | 1,26,046 | 1,28,212 | 8 | 264 | 2,54,530 |
| కరీంనగర్ | 1,77,893 | 1,77,117 | 44 | 102 | 3,55,156 |
| చొప్పదండి | 1,13,050 | 1,19,933 | 7 | 193 | 2,33,183 |
| మానకొండూరు | 1,08,846 | 1,12,766 | 1 | 128 | 2,21,741 |
| హుజూరాబాద్ | 1,21,809 | 1,27,743 | 6 | 164 | 2,49,722 |
| వేములవాడ | 1,06,890 | 1,15,331 | 30 | 53 | 2,22,304 |
| సిరిసిల్ల | 1,19,663 | 1,24,756 | 7 | 106 | 2,44,532 |
| హుస్నాబాద్ | 1,19,763 | 1,22,415 | 4 | 215 | 2,42,397 |
| మొత్తం | 15,59,786 | 16,19,037 | 181 | 1,817 | 31,80,821 |

### నెల రోజుల్లో పెరిగిన ఓట్లు 68,538

గత రెండు ఎన్నికలను చూస్తే ఎన్నికకు ఎన్నికకూ మధ్య ఓటర్ల సంఖ్య తగ్గింది. 2014 ఎన్నికల వేళ 28,27,556 మంది ఓటర్లు ఉండగా, అదే 2018 నాటికి ఆ సంఖ్య 27,87,549కి తగ్గింది. అప్పుడు 40,007 మంది ఓట్లు తగ్గాయి. అదే ప్రస్తుతం చూస్తే ఓటర్ల సంఖ్య భారీగానే పెరిగింది. గత అక్టోబర్ 4న ఎన్నికల కమిషన్ ఓటరు జాబితా విడుదల చేసినప్పుడు 31,12,283 ఓట్లు ఉన్నాయని తేలింది. చివరగా మరో అవకాశం ఇవ్వడంతో చాలా మందే వినియోగించుకున్నారు. కేవలం నెల రోజుల్లోనే 68,538 మంది కొత్తగా ఓటు నమోదు చేసుకున్నారు. ఈ లెక్కన మొత్తం ఓటర్ల సంఖ్య 31,80,821కు చేరగా, గతంతో పోలిస్తే ఈసారి అర్హులు పెద్ద సంఖ్యలో ముందుకొచ్చినట్టు స్పష్టమవుతున్నది. 13 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఓటరు ప్రంభజనం కనిపించింది. అలాగే, పదొకండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మహిళలే పెద్ద సంఖ్యలో ఉన్నారు.

# ఓటు వేసేందుకు ధ్రువీకరణ పత్రాలివే..

- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి



కలెక్టరేట్, నవంబర్ 13 : ఈనెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు గుర్తింపు కార్డుకు ప్రత్యామ్నాయంగా 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి ఉండాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, బ్యాంకు, తపాలా కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్, కేంద్ర కార్మిక శాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా(ఆర్జీఐ), నేషనల్ పాపులేషన్ రిజిష్టర్(ఎన్ఎఐ) కింద జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్‌పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్‌యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు(యూడీఐడీ)లు కలిగి ఉండాలని ఆయన తెలిపారు. ఈ 12 రకాల కార్డుల్లో ఏ గుర్తింపు కార్డు ఉన్నా ఓటు వేయవచ్చునని కలెక్టర్ తెలిపారు.




కలెక్టరేట్ : పోలింగ్ కేంద్రాల వద్ద గుర్తింపు పత్రాలపై ముద్రిత కరపత్రం

# నేటి నుంచి బాలల చలన చిత్రోత్సవాలు

కమాన్ చౌరస్తా, నవంబర్ 13 : జిల్లా కేంద్రంలోని ఫిలింభవన్‌లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నవంబర్ 14, 15, 16 తేదీల్లో బాలల చిత్రాల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ ఫిలింక్లబ్ అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి లక్ష్మిగౌతమ్ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా, మూడు రోజుల పాటు సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు ఉంటుందని, ఇందులో బాలభారతం, కారామతి కోట్, అభయం చిత్రాలు ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమన్ని హాస్యనటుడు ఆర్ఎస్ నంద ప్రారంభిస్తారని, సాహితీ గౌతమి అధ్యక్షుడు నంది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని వారు వివరించారు.

# 17 నుంచి రాష్ట్రస్థాయి సీఎస్‌ఏ క్రీడా పోటీలు

- రాష్ట్రవ్యాప్తంగా 1800 మంది క్రీడాకారులు, అధికారుల హాజరు

కొత్తపల్లి, నవంబర్ 13 : 18వ రాష్ట్రస్థాయి సెయింట్ జాన్స్ పాఠశాల (సీఎస్ఏ) క్రీడా పోటీలను ఈనెల 17 నుంచి మూడు రోజుల పాటు కరీంనగర్‌లోని సెయింట్ జాన్స్ పాఠశాలలో నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ సిస్టర్ ఇన్నాలు తెలిపారు. సోమవారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1800 మంది క్రీ డాకారులు, అధికారులు హాజరుకానున్నార ని తెలిపారు. అండర్-17 విభాగంలో బాల బాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్‌బాల్, అథ్లెటిక్స్, క్యారమ్స్ అంశాల్లో పోటీ లు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ పో టీల్లో పాల్గొనే క్రీడా కారులు, అధికారులకు సెయింట్ జాన్స్ పాఠశాల ఆధ్వర్యంలో ఉచి త భోజన, వసతి సదుపాయాలను మూడు రోజులపాటు కల్పిస్తున్నామని చెప్పారు. అలాగే పోటీల్లో విజేతలుగా నిలిచే క్రీడా కారులకు షీల్డ్‌లతోపాటు ప్రశంసా పత్రాలను అందజేస్తామని తెలిపారు. పోటీలను ఘనం గా నిర్వహించేందుకు పాఠశాల మైదానంలో రెండు ఖోఖో కోర్టులు, మూడు కబడ్డీ కోర్టులు, ఒక బాస్కెట్‌బాల్ , రెండు వాలీబాల్ కోర్టులను ఏర్పాటు చేశామన్నారు. పోటీలను ఉదయం, రాత్రి వేళల్లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సుపీరియర్ సిస్టర్ జోసఫ్‌మేరీ, సిస్టర్ జసింత, పీఈటీ వై ప్రేమ్‌రెడ్డి పాల్గొన్నారు.



క్రీడా కోర్టులను పరిశీలిస్తున్న నిర్వాహకులు